క్లుప్తంగా

సక్రమంగా బడిఈడు పిల్లల గుర్తింపు సర్వే



మాట్లాడుతున్న ఎంఈవో రవి

జి.సిగడాం: గ్రామాల్లో బడిఈడు పిల్లలను గుర్తించి బడిలో ఉన్నది, లేనిది తెలుసుకోవడానికి సక్రమంగా సర్వే చేపట్టాలని ఎంఈవోలు అరసాడ రవి, ముళ్ల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, సీఆర్పీలతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐదు నుంచి 17 ఏళ్లలోపు వారు కచ్చితంగా పాఠశాలలు, కళాశాలల్లో ఉండి విద్యను అభ్యసించాలన్నారు. ఎక్కడైనా డ్రాపవుట్ పిల్లలు ఉంటే తక్షణమే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. మండల వ్యాప్తంగా 7,079 మంది పిల్లలు బడిలో చేరి విద్యను కొనసాగిస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వం విద్యాబోధన కోసం మౌలిక సదుపాయాలు కల్పించి ఉచిత విద్యను అందిస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంఎస్ కోఆర్డినేటర్ కెంబూరి చిన్నసూరి ఉన్నారు.

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు డి.బొండపల్లి విద్యార్థి ఎంపిక



విద్యార్థి జానును అభినందిస్తున్న ఉపాధ్యాయులు

జి.సిగడాం: రాష్ట్రస్థాయి యోగ పోటీలకు డి.బొండపల్లి (డి.ఆర్.వలస) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి కె.జాను ఎంపికైనట్టు హెచ్ఎం ఎం.కూర్మినాయుడు తెలిపారు. శుక్రవారం జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబర్చడం ద్వారా వచ్చే నెల ఒకటి నుంచి మూడో తేదీ వరకు పశ్చిమ గోదావరి జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీ పోటీలకు అర్హత సాధించినట్టు యోగా ఉపాధ్యాయుడు పి.గౌరినాయుడు చెప్పారు. విద్యార్థి జానును ఎంఈవోలు అరసాడ రవి, ముళ్ల శ్రీనివాసరావు, పీడీ బి.రాజ్యలక్ష్మి, కె.బెనర్జీ, సీనియర్ ఉపాధ్యాయుడు కుమరాపు లక్ష్మణరావు, సర్పంచ్ కుమరాపు శాంతమ్మ, ఎంపీటీసీ సభ్యుడు కుమరాపు రమేష్‌నాయుడు అభినందించారు.

ఏడాది పొడవునా పంటలు పండాలి



కూరగాయల సాగును పరిశీలిస్తున్న సిబ్బంది

ఎచ్చెర్ల క్యాంపస్: ఏడాది పొడుగునా పంటలు చేతికొచ్చేలా రైతులు సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రకృతి వ్యవసాయ శాఖ టెక్నికల్ అధికారి హేమసుందర్ అన్నారు. కేశవరావుపేటలోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను శుక్రవారం పరిశీలించారు. కనీసం 20 సెంట్లలో పలు రకాల పంటలు సాగు చేయడం ద్వారా నెలకు రూ. 10 వేలు ఆదాయం వస్తోందని రైతులకు వివరించారు. సిబ్బంది లక్ష్మున్నాయుడు, గున్నం నాయుడు పాల్గొన్నారు.

స్వయంశక్తి సభ్యుల పేర్లు నమోదు చేయాలి



మాట్లాడుతున్న పీడీ విద్యాసాగర్

నరసన్నపేట: స్వయంశక్తి సభ్యులందరినీ కేంద్ర ప్రభుత్వం రూపొందించిన లోకేష్ యాప్‌లో నమోదు చేయాలని డీఆర్‌డీఏ పీడీ విద్యాసాగర్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నరసన్నపేట, ఎచ్చెర్ల ఏసీ పరిధిలో ఉన్న పది మండలాలకు చెందిన సీఎఫ్‌లు, సీసీలకు లోకేష్ యాప్‌పై శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. దీంట్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో కొన్ని మండలాల్లో ఈ ప్రక్రియ జోరుగా జరుగుతోందన్నారు. మిగిలిన మండలాలు కూడా బాధ్యతగా యాప్‌లో సభ్యుల పేర్లు నమోదు పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందించేందుకు ఈ యాప్ ఎంతో ఉపకరిస్తుందని తెలిపారు. సీఎఫ్‌లు తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. యాప్ నమోదులో నరసన్నపేట, పోలాకి మండలాలు ప్రగతి బాగుందన్నారు. డీపీఎం ఐబీ మోహనరావు, డీపీఎం హెచ్‌ఆర్ వైకుంఠరావు, ఏసీ కొండలరావు, సీసీ ఐటీ కల్యాణ చక్రవర్తి, మాస్టర్ ట్రైనీలు పాల్గొన్నారు.

శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

బూర్జ: రైతు ఉత్పత్తిదారుల సంఘం సభ్యులు బుక్ కీపర్ల శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఎం.రవీంద్రబాబు అన్నారు. మండల కేంద్రంలోని వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో ఏపీఎం పి.బాబూరావు ఆధ్వర్యంలో వెలుగు సిబ్బందికి రెండు రోజుల శిక్షణ శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఎంఎంఎస్ అధ్యక్షురాలు బొడ్డేపల్లి రమణమ్మ, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): జగనన్న ఆరోగ్య సురక్ష కిట్ అందిస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు



జి.సిగడాం: పున్నాంలో పౌష్టికాహార ప్రదర్శనను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

ప్రజల ఆరోగ్యానికి రక్ష



ఎచ్చెర్ల: లావేటిపాలెంలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

● ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల: ప్రజల చెంతకే వైద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేరువ చేసిందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. లావేరు మండలం లావేరు-2 సచివాలయం పరిధి లావేటిపాలెం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతిఒక్కరికీ ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు సీతంనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, పార్టీ నాయకులు లంకలపల్లి గోపి, పీఏసీఎస్ చైర్మన్ బూరాడ చిన్నారావు, ఎంపీడీవో సురేష్, సర్పంచ్ ఉర్లాపు లక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు ఇనుపకుర్తి సతీష్, డి.రాధ, ఉపసర్పంచ్ పైడి దాము, లంకలపల్లి నారాయణరావు, ఇనుపకుర్తి చలపతి, తార అప్పలరాజు, త్రినాథ, ఎస్.అసిరప్పడు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

జి.సిగడాం: వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. పున్నాం గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్య రంగానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. అనంతరం పౌష్టికాహార ప్రదర్శనను తిలకించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యుడు కుమరాపు రమేష్‌నాయుడు, పార్టీ నాయకులు మామిడి బలరాం, చందక సతీష్, అదిత్య వర్మరాజు, పల్లేటి సన్యాసిరావు, ఎంపీడీవో కె.నిశ్చల, ఈఓపీఆర్డీ ఎస్.శ్రీనివాసరావు ఉన్నారు.

ప్రజారోగ్యమే సీఎం జగన్ లక్ష్యం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని బలగ సచివాలయం, మహాలక్ష్మినగర్ కాలనీ సచివాలయం పరిధిలో ధర్మాన ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలవద్దకే వైద్యం అందించిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీయేనన్నారు. కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబులేసు, వైఎస్సార్ సీపీ నాయకులు సాధు వైకుంఠరావు, ఆలుగుబిల్లి నాగభూషణరావు, ఎండ రమేష్, చిట్టి జనార్దనరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్: ప్రతి ఒక్కరూ కళ్లను తనిఖీ చేయించుకోవాలని వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. కళ్లేపల్లి గ్రామంలో సర్పంచ్ గంగు నాగరత్నం ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ రుప్ప దివ్య, మండల పార్టీ అధ్యక్షుడు చిట్టి జనార్దనరావు, సర్పంచ్ గంగు నరేంద్రకుమార్, పార్టీ నాయకులు మూకళ్ల జయానంద్, బాణ రామకిషోర్, మూకళ్ల అనిల్‌కృష్ణ, బోర కామేశ్వరరావు, శిమ్మ భీమారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట

రణస్థలం: రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. జీరుపాలెం గ్రామ సచివాలయంలో రావాడ పీహెచ్‌సీ వైద్యులు ధర్మాన సుమన్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని నిర్వహించారు. వైద్యుడు సుమన్ మాట్లాడుతూ.. 356 మందికి వైద్య పరీక్షలు చేశామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, మండల నాయకులు మైలపల్లి కామరాజు, చిల్ల వెంకటరెడ్డి, గురాన మానస, జీరుపాలెం సర్పంచ్ ఎం.రాముడు, ఎంపీటీసీ సభ్యురాలు మైలపల్లి లక్ష్మి ఉన్నారు.



రణస్థలం: జీరుపాలెంలో వైద్య పరీక్షలు పరిశీలిస్తున్న సాయికుమార్



శ్రీకాకుళం రూరల్: విద్యార్థులకు కళ్లద్దాలు అందిస్తున్న యువనేత



సామాజిక సాధికార యాత్రలో భాగంగా జిల్లాకు విచ్చేసిన వైఎస్సార్ సీపీ ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ వై.వి. సుబ్బారెడ్డిని కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ స్థితిగతులపై చర్చించారు.

\- శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ)

ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల



రణస్థలం: ఓటర్ల జాబితాను ప్రచురిస్తున్న ఎస్‌డీసీ పద్మావతి

రణస్థలం: ఎచ్చెర్ల నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాల్లో ఉన్న 309 పోలింగ్ స్టేషన్ల వద్ద ముసాయిదా కొత్త ఓటర్ల జాబితాను విడుదల చేసినట్టు ఎన్నికల పరిశీలన అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.పద్మావతి శుక్రవారం తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆమె కొత్త ముసాయిదా ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల సమగ్ర వివరాల జాబితాను ప్రచురించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 309 పోలింగ్ కేంద్రాల్లో ఉన్న అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, ఓటర్లతో పోలింగ్ కేంద్రాల వద్ద గ్రామ సభ నిర్వహించి ముసాయిదా జాబితాను విడుదల చేయడం జరిగిందన్నారు. జి.సిగడాం మండలంలో 45,649, లావేరు 53,883, రణస్థలం 67,297, ఎచ్చెర్లలో 72,646 మంది.. మొత్తంగా 2,39,475 మంది ఓటర్లు ముసాయిదా జాబితాలో నమోదై ఉన్నారన్నారు. వీరిలో మహిళలు 1,18,255 మంది, పురుషులు 1,21,199 మంది, ట్రాన్స్‌జెండర్స్ 21 మంది ఉన్నట్టు పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో ఏమైన చేర్పులు, మార్పులు ఉంటే ఈ నెల 27వ తేది నుంచి డిసెంబర్ తొమ్మిదో తేది వరకు ఫారం 6, 7, 8లకు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. అలాగే ప్రతి సోమవారం పోలింగ్ కేంద్రాల వద్ద నిర్వహిస్తున్న సమావేశంలో కొత్తగా ఓటరుకు ఫారం-6, ఓటర్ కార్డు తొలగింపునకు ఫారం-7, సవరణ కోసం ఫారం-8లను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సనపల కిరణ్‌కుమార్, ఎన్నికల డీటీ జి.కె.శ్రీనివాస్ ఉన్నారు.

భవన నిర్మాణాలకు ప్లాన్ తప్పనిసరి



ఓపెన్ ఫోరంలో మాట్లాడుతున్న ఏసీపీ రమణమూర్తి

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): కార్పొరేషన్ పరిధిలో కొత్తగా నిర్మాణాలు చేపట్టదలిచివారంతా ప్లాన్‌లు పెట్టుకునేలా చూడాల్సిన బాధ్యత ప్లానింగ్ సెక్రటరీలదేనని ఏసీపీ రమణమూర్తి స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణదారులకు నోటీసులివ్వాలన్నారు. శ్రీకాకుళం కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం ఎల్‌టీపీలు, ప్లానింగ్ సెక్రటరీలతో ఓపెన్ ఫోరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ చిన్న నగరంగా ఉన్న శ్రీకాకుళాన్ని అభివృద్ధి చేసే దిశగా నిర్మాణాలు చేపట్టేందుకు సర్క్యులేషన్ పేట్రన్ తీసుకొచ్చేందుకు సహకరించిన మంత్రి ధర్మాన ప్రసాదరావు, కలెక్టర్, కమిషనర్, ప్లానింగ్ సెక్రటరీలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్లాన్‌ప్రకారమే నిర్మాణాలు చేసేలా చూడాల్సిన బాధ్యత ప్లానింగ్ సెక్రటరీలదేనన్నారు. శ్రీకాకుళం నగరాన్ని గుర్తించేలా నేషనల్‌హైవే వద్ద శ్రీకాకుళం స్వాగత బోర్డులు, ఆర్చి ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజినీర్ సుగుణాకరరావు, టీపీఓ ఉమామహేశ్వరరావు, ఎల్‌టీపీలు, ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు.

కళ్లేపల్లి పీహెచ్‌సీకి రూ.2.60 కోట్లు మంజూరు



పీహెచ్‌సీ నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

శ్రీకాకుళం రూరల్: తీరప్రాంత వాసుల కల నెరవేరబోతుంది. కళ్లేపల్లి, కిల్లిపాలెం, ఇప్పిలి, పెదగనగళ్లపేట, కుందువానిపేట, కనుగులవానిపేట తదితర ప్రాంతాల్లో ఉన్న వారంతా ప్రభుత్వ వైద్య సేవలు అందాలంటే సింగుపురం పీహెచ్‌సీకి వెళ్లాల్సి వచ్చేది. ఇకపై ఆ ఇబ్బందులు తప్పనున్నాయి. నూతనంగా మంజూరైన కళ్లేపల్లి పీహెచ్‌సీకి ప్రభుత్వం రూ.2 కోట్ల 60 లక్షల నిధులు మంజూరు చేసింది. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆధ్వర్యంలో నవంబర్ 2న పీహెచ్‌సీ నిర్మాణానికి భూమిపూజ జరగనుందని ఏఎంసీ చైర్మన్ మూకళ్ల తాతబాబు, సర్పంచ్ గంగు నరేంద్రకుమార్ తెలిపారు. శంకుస్థాపన పనులు, హద్దులు నిర్ణయించే ప్రక్రియను శుక్రవారం జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీను, జెడ్పీటీసీ రుప్ప దివ్య, గంగు నరేంద్రకుమార్, మూకళ్ల జయానంద్, ఆర్అండ్‌బీ అధికారులు పరిశీలించారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



దీక్షలో కూర్చున్న ఏపీ పీటీడీ ఎన్ఎంయూ నాయకులు

శ్రీకాకుళం అర్బన్: ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏపీ పీటీడీ నేషనల్ మజ్దూర్ యూనియన్ జిల్లా కార్యదర్శి వై.అప్పయ్య డిమాండ్ చేశారు. ఏపీ పీటీడీ ఎన్ఎంయూ జోనల్ కమిటీ పిలుపు మేరకు శుక్రవారం శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ కార్యాలయ ఆవరణలో రెండు రోజుల నిరాహారదీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిపో స్పేరులో సస్పెండైన ఉద్యోగులకు అదే డిపోలో పోస్టింగ్ ఇవ్వాలని, పీడీ 1/2019 సర్క్యులర్ అమలు చేయాలని, డే ఔట్, నైట్ ఔట్, ఓటీ అలవెన్స్‌లు అదే నెల జీతంతో కలిపి ఇవ్వాలని, అన్ని రకాల సిక్‌లపై జీతాలు చెల్లించాలని, అన్ని కేటగిరిలలో ఖాళీగా ఉన్న పదోన్నతులను భర్తీ చేయాలని, ఆక్యుపెన్సీ రేషియో తక్కువ వస్తుందని చెప్పి వెహికల్‌తో పాటు స్టాఫ్‌ను బదిలీ చేసే విధానం వీడాలని, ఎన్ఎంయూ నాయకులు, ఉద్యోగులపై వివక్ష మానుకోవాలని డిమాండ్ చేశారు. దీక్షలో ఏపీ పీటీడీ ఎన్ఎంయూ నాయకులు కె.నరసింహులు, కె.కె.రావు, జె.ఆర్.రావు, వి.డి.రావు, బి.పి.రాజు, టీఎస్ నారాయణ, ఎల్ఎస్‌రావు, వై.ఎ.రావు, కుమార్, ఆర్.ఎస్.చలం, వై.వి.ఆర్ మూర్తి, ఎస్.వి.రావు, ఏజీ రాజులు, ఎం.కె.రావు, ఆలీ, ఎంఎస్ రామ్మూర్తి పాల్గొన్నారు.

ఈఎస్ఐ ఆస్పత్రిని పూర్తి చేయాలి



ధర్నా చేస్తున్న కార్మిక సంఘ నాయకులు

రణస్థలం: పైడిభీమవరంలో నిర్మిస్తున్న ఈఎస్ఐ పది పడకల ఆస్పత్రి పనులను సత్వరమే పూర్తి చేసి ప్రారంభించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్ అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు కోరారు. డయాగ్నస్టిక్ సెంటర్ కమ్ డిస్పెన్సరీ నిర్మాణం సత్వరమే పూర్తి చేయాలని కోరుతూ ఆస్పత్రి ఎదుట శుక్రవారం ధర్నా చేపట్టారు. కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. కార్మిక సంఘ నాయకులు ఐ.నారాయణరావు, జె.గంగరాజు, ఎం.అప్పల నర్సయ్య, బి.సురేష్ ఉన్నారు.

సంతోషిమాతకు పూజలు



పూజలందుకుంటున్న సంతోషిమాత

శ్రీకాకుళం కల్చరల్: పాత శ్రీకాకుళంలోని సంతోషిమాత ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, దుర్గాసూక్త పారాయణలు నిర్వహించారు. అర్చకులు మోదుకూరి కిరణ్‌శర్మ ఆధ్వర్యంలో భక్తుల గోత్రనామాలతో అర్చనలు చేశారు.

సామాజిక తనిఖీల కోసం

పంట నమోదు జాబితా సిద్ధం



ఎచ్చెర్ల క్యాంపస్: జరజాంలో వరి పంట పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు



రణస్థలం: అర్జునవలసలో ఈక్రాప్ జాబితా ప్రదర్శిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్/ఎచ్చెర్ల: ఖరీఫ్- 2023 సీజన్‌కు సంబంధించి పంట నమోదు జాబితాలను సామాజిక తనిఖీల నిమిత్తం రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు శ్రీకాకుళం సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు బి.రజిని అన్నారు. జరజాం గ్రామంలో వసాయ అధికారుల బృందం శుక్రవారం పరిశీలించింది. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ..తులు తమ పంట నమోదు వివరాలను ఆర్‌బీకేలకు వెళ్లి తెలుసుకోవాలన్నారు. మార్పులు చేయాల్సి ఉంటే వ్యవసాయ, ఉద్యానవన సహాయకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. వరి పంట తెగుళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యవసాయ అధికారుల సూచన మేరకు మాత్రమే పురుగు మందు వినియోగించాలని అన్నారు. వ్యవసాయ అధికారి వై.సురేష్, స్థానిక ఎంపీటీసీ సభ్యుడు సీరపు శ్రీరాంమూర్తి, స్థానిక నాయకులు దుంగ దాలినాయుడు, రామకృష్ణ పాల్గొన్నారు.

ఆర్‌బీకేల్లో పంట నమోదు వివరాల జాబితా

రణస్థలం: మండలంలోని 28 ఆర్‌బీకేల్లో ఈక్రాప్ నమోదు జాబితాలను ప్రచురించడం జరిగిందని మండల వ్యవసాయాధికారి డి.విజయభాస్కర్ తెలిపారు. అర్జునవలస గ్రామ రైతు భరోసా కేంద్రంలో ఈక్రాప్ నమోదు జాబితాను రైతుల సమక్షంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 27 నుంచి 29వ తేదీ వరకు ముసాయిదా జాబితా ప్రదర్శనలో ఉంటుందని, చేర్పులు, మార్పులు ఉంటే రైతులందరు సరిచూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో అర్జునవలస సర్పంచ్ మీసాల లక్ష్మీరామునాయుడు, ఎంపీటీసీ సభ్యుడు గురాన ప్రసాద్ ఉన్నారు.

3న విద్యార్థులకు ఎసెస్‌మెంట్ సర్వే పరీక్షలు

నరసన్నపేట: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 3, 6, 9 తరగతులు చదువుతున్న విద్యార్థులకు వచ్చేనెల మూడో తేదీన జాతీయస్థాయి ఎసెస్‌మెంట్ సర్వే పరీక్షలు సక్రమంగా నిర్వహించాలని ఎంఈవోలు శాంతారావు, దాలినాయుడు సూచించారు. స్థానిక విద్యాశాఖాధికారి కార్యాలయంలో శుక్రవారం ఇన్విజిలేటర్లకు పరీక్షల నిర్వహణపై అవగాహన నిర్వహించారు. ఈ పరీక్షల ఇన్విజిలేటర్లుగా డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 60 మందిని ఎంపిక చేసి వారికి శిక్షణ నిచ్చారు. ఈసందర్భంగా ఎంఈవోలు మాట్లాడుతూ.. మండలంలో 50 పాఠశాలల్లో నిర్వహించనున్న పరీక్షలకు 1700 మంది విద్యార్థులు హాజరవుతారన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఎసెస్‌మెంట్ పరీక్ష ద్వారా విద్యార్థుల సామర్థ్యం తెలుస్తోందన్నారు. ప్రధాన ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. తెలుగు, లెక్కలు, ఇంగ్లిష్ సబ్జెక్టుల్లో పరీక్ష ఉంటుందన్నారు.

గౌరీ పౌర్ణమి ఉత్సవాలు ప్రారంభం



కోలాట ప్రదర్శన

ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేట గ్రామంలో నాలుగు రోజుల పాటు నిర్వహించనున్న గౌరీ పౌర్ణమి ఉత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. వేడుకల్లో భాగంగా భక్తులు గౌరీదేవికి పూజలు చేశారు. సాధన గరిడి, తప్పెటగుళ్లు, కోలాటం, ఇతర నృత్య ప్రదర్శనలో అమ్మవారిని ఊరేగించారు. గ్రామంలో ఎటువంటి శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా జేఆర్‌పురం సీఐ ఆదాం, ఎచ్చెర్ల ఎస్సై సత్యనారాయణతో కూడిన పోలీస్ అధికారులు బందోబస్తును ఏర్పాటు చేశారు.